
హస్మత్‌పేట చౌరస్తాలో రావణ దహనం..


బబ్బుగూడలో రావణ దహనం కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్


సుమిత్రానగర్‌లోని పాల్గొన్న వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి


గంగపుత్ర సంఘంలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


ధరణినగర్‌లో జమ్మిచెట్టు పూజలో పాల్గొన్న కాలనీవాసులు


కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లో మహిషాసురమర్దిని అమ్మవారి అలంకరణలో అమ్మవారు


మోతీనగర్ శంకర్‌మఠంలో కామధేను అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

అంబరాన్నంటిన విజయ దశమి సంబురం




కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు పండాల సతీష్‌గౌడ్, ముద్దం నర్సింహయాదవ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో విజయ దశమి (దసరా) సంబురాలు అంబరాన్నంటాయి. భక్తులు ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకున్నారు. వ్యాపారులు తమ దుకాణాల్లో ఆయుధ పూజలు నిర్వహించారు. ప్రజలు తమ వాహనాలకు పూజలు చేశారు. సాయంత్రం జమ్మి చెట్టును దర్శించుకుని రావణ దహన కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు కార్పొరేటర్లు దసరా శుభాకాంక్షలు తెలిపారు. – కూకట్‌పల్లి


ఎమ్మెల్సీ నవీన్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ నాయకులు


పీజేఆర్‌నగర్‌లో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

సుమిత్రానగర్‌లోని శ్రీకనకదుర్గా దేవి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి




ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


అంజయ్యనగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు


మూసాపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో రావణ దహన కార్యక్రమం


రమ్యా గ్రౌండ్‌లో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి


హైదర్‌నగర్ ప్రధాన రహదారిపై ఉన్న మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, నాయకులు


ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ఆపీపా జిల్లా అధ్యక్షుడు కట్టా రవికుమార్



కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు, టీపీసీసీ డాక్టర్ సెల్ చైర్మన్ డా. విశ్వతేజేశ్వరరావుకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు కావేటి నాగార్జున, బండారి ప్రవీణ్‌గౌడ్


కబీర్‌నగర్ చౌరస్తాలో రావణ దహన కార్యక్రమం



ఆదిత్యనగర్, శాతవాహననగర్‌కాలనీల్లో జరిగిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మహిళా భక్తులు

నియామకం


నేతి శ్యాంసుందర్

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీకి కోఆర్డినేటర్‌గా నేతి శ్యాంసుందర్ నియమితులయ్యారు. 1994 నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ క్రియాశీలకంగా ఉన్నారు. 2000 సంవత్సరంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తొలిసారిగా ఎన్నికై కాంగ్రెస్ అధిష్టానం మన్ననలు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2012లో బొత్స సత్యనారాయణ నాయకత్వంలోని పీసీసీ కమిటీలో కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో పీసీసీ కార్యదర్శిగా సేవలు అందిస్తూ వచ్చారు. పీసీసీ కార్యదర్శిగా సేవలను అందిస్తూ వచ్చిన తనకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటి కో–ఆర్డినేటర్‌గా పార్టీ అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా నేతి శ్యాంసుందర్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తన పదవికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు.


వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న ఏడుకొండలు దంపతులు

దుర్గమ్మ నాగదేవత ఆలయంలో లడ్డూ వేలం

మోతీనగర్: శ్రీవివేకానందనగర్ దుర్గమ్మ నాగదేవత ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం లడ్డూ ప్రసాదాన్ని వేలం వేశారు. ఈ లడ్డూ ప్రసాదాన్ని ఆలయ కమిటీ సభ్యులు కలవల ఏడుకొండలు దంపతులు కైవసం చేసుకున్నారు. జీనలాల్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పులిగోళ్ల శ్రీ లక్ష్మీ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఆలయ కమిటి సభ్యులు ములుగల పద్మారావు, రామకృష్ణ, సిరికి శ్రీనివాస్, వరప్రసాద్, పోలిశెట్టి శ్రీనివాస్, రాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శన

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆలిండియా శారీమేళాలో భాగంగా మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీలత శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది. ఇందులో గణపతి, సరస్వతి పూజ, మీనాక్షి పంచరత్న, తీరు తీరు జవరాల, రాజేశ్వరీ అష్టకం అంశాలను హరిత, శ్రీసంస్కృతి, ప్రవల్లిక, నిగమ, కీర్తన, అన్విత, మరుషిక, మహతి, మనస్విలు ప్రదర్శించారు.




ఎన్నికల కార్యాలయం ప్రారంభిస్తున్న సురభి రవీందర్‌రావు తదితరులు

బీజేపీ కార్యాలయం ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కార్యాలయం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఎస్ఎస్‌డీ గ్రామర్ స్కూలు ఎదురుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సురభి రవీందర్‌రావు మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నందున అందరికీ సౌకర్యవంతంగా ఉండేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ ముఖ్య నాయకులందరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.